ప్రజాశక్తి

బుధవారం 20 డిసెంబరు 2023 | 8 పేజీలు


ఎన్‌టిఆర్ | కృష్ణా





పిల్లల పండుగ...కనులకు వేడుక...

- విద్యార్థులతో కళకళలాడిన 'సిద్ధార్థ' ప్రాంగణం
- అమరావతి బాలోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన బాలలు
- ఆట, పాట, నృత్యాలతో సందడి



అమరావతి బాలోత్సవ్ ఆరో పిల్లల పండుగ అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరావడంతో మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ కళాశాల ఆవరణ విద్యార్థులతో కళకళలాడింది. 200 విద్యాసంస్థల నుండి సుమారు 11 వేల మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తొలిరోజు పోటీల్లో పాల్గొనేందుకు మూడు వేల మందికిపైగా విద్యార్థులు రావడంతో పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు ఆడుతూ...పాడుతూ... కథలు చెబుతూ... ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. 55 ఈవెంట్స్‌లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అన్నీ ఒక్కచోటనే జరగడంతో విద్యార్థుల్లో సందడి నెలకొంది.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ 4, 5 పేజీల్లో)



అమరావతి బాలోత్సవ్‌లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు

కాల్‌మనీ కేటుగాళ్లు బిసిలు కాదు

- బుద్ధా లక్ష్యంగా కేశినేని ఘాటు వ్యాఖ్యలు
- మరోసారి రోడ్డున టిడిపి నేతలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో టిడిపి రాజకీయాలు వీధికెక్కాయి. పార్టీ ముఖ్యనేతలు రోడ్డున పడి టికెట్ల కోసం విమర్శలకు దిగుతున్నారు. విజయవాడలో జరిగిన 40 బిసి కులాల సమావేశం సందర్భంగా ఎంపి కేశినేని పలు అంశాలను ప్రస్తావించారు. విజయవాడ ఎంపి కేశినేని నాని సొంతపార్టీ నేతలనే లక్ష్యంగా చేసుకుని ఇంకా తన వ్యాఖ్యలను కొనసాగిస్తున్నారు. విజయవాడ ఎంపి సీటును ఆశిస్తున్నట్లుగా చెబుతున్న బుద్ధా వెంకన్నను లక్ష్యంగా చేసుకుని ఎంపి కేశినేని నాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "విజయవాడ ఎంపి టికెట్ బిసిలకు ఇవ్వాలన్న డిమాండ్‌ను నేను ఆహ్వానిస్తున్నా, అయితే కాల్‌మనీ వ్యాపారాలు చేసి కోట్లాది రూపాయలు సంపాదించేవారు బిసిలు కాదు, నీతీ నిజాయితీ, మచ్చలేని వ్యక్తులే (మిగతా 6లో)

జిజిహెచ్‌లో కరోన ప్రత్యేక వార్డు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : కరోనా .. ఈ పేరు వింటేనే భయం వేస్తుంది. రెండేళ్ల పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరిని భయాందోళనకు గురిచేసింది. అయితే ఇప్పుడు కరోనా లేదని, కేసులు లేవని, ఎవరికి వారు మాస్కులు తీసేసి, ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి సమయంలోనే మళ్లీ కరోనా విజృంభిస్తుందనే వార్త ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. కొత్తగా 'జెఎన్-1' పేరుతో కొత్త వేరియంట్‌తో కొత్త వైరస్ వేగంగా విజృంభిస్తోంది. ఈ నేపథ్యంలో విజయవాడలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కరోనా చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా ఐసొలేషన్ వార్డును ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేష్ తెలిపారు. ఈ వార్డులో 22 పడకలు ఏర్పాటు చేశామని, సీనియర్ వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో పాటు ప్రత్యేకంగా మెడికల్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆక్సిజన్ సమస్య తలెత్తకుండా ఇప్పటికే 22 కెఎల్ ప్లాంట్ సిద్ధంగా ఉందన్నారు. మరికొద్ది రోజుల్లో 13 కెఎల్ ప్లాంట్ అందుబాటులోకి రానుందని తెలిపారు.



జిజిహెచ్‌లో ప్రత్యేక వార్డు



అంగన్వాడీలకు మద్దతుగా విజయవాడలో నిర్వహించిన ర్యాలీలో సిఐటియు నేతలు ఎం.ఎ.గఫూర్, వి.ఉమామహేశ్వరరావు తదితరులు

అంగన్వాడీల వినూత్న నిరసన

- మచిలీపట్నంలో చెవిలో పూలు పెట్టుకుని ఆందోళన
- మద్దతుగా విజయవాడలో ర్యాలీ

(వార్తలు లోపలి పేజీల్లో)



బందరులో చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

బందరు పోర్టు ఎప్పటికి పూర్తయ్యేను?



- 6 నెలల్లో రూ.400 కోట్ల పనులు
- ఇంకా 24 నెలల్లో రూ.3,670 కోట్ల పనులు చేయాలి
- తపిశపూడి పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మార్పుకు సన్నాహాలు
- ప్రత్యామ్నాయంగా కరగ్రహారంలో 45 ఎకరాలు
- త్వరలో నిర్మాణానికి టెండర్లు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

"30 నెలల్లో నిర్మించాల్సిన బందరు పోర్టును 24 నెలల్లో పూర్తి చేస్తున్నాం. అందుకు కాంట్రాక్టు సంస్థ మోఘా ఇంజినీరింగ్ కూడా ఆమోదం తెలిపింది" అని ప్రభుత్వం చెబుతన్న మాటలు ఆచరణలో నెరవేరేలా కనిపించడం లేదు. ఆరు నెలలుగా సాగుతున్న పనుల పురోగతిని పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. మొదటి దశలో నాలుగు బెర్తుల నిర్మాణానికి 24 నెలల్లో రూ.3,670.67 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, ఆరు నెలల్లో కేవలం రూ.400 కోట్లు విలువైన వర్కులు మాత్రమే పూర్తయ్యాయి. మారిటైంబోర్టుతో కాంట్రాక్టు సంస్థ అగ్రిమెంట్ చేసుకున్న కాలపరిమితిలో పనులు పూర్తవ్వడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మరోపక్క పోర్టు నిర్మాణానికి అవసరమైన పోలీస్ ట్రైనింగ్ సెంటర్ భూమిని స్వాధీనం చేసుకునేందుకు మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంపిడిసిఎల్) తాజాగా కసరత్తు మొదలెట్టింది.

షెడ్యూల్‌లో సగం పనులే !

ఈ ఏడాది మే చివరి వారంలో బందరు పోర్టు నిర్మాణ పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. మొదటి దశలో బందరు పోర్టు నాలుగు బెర్తులను 1730 ఎకరాల్లో రూ.5,835 కోట్ల వ్యయంతో పోర్టు నిర్మించాల్సి ఉంది. మెగా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ రూ.3,670.67 కోట్లకు కాంట్రాక్టు దక్కించుకుని పనులు ప్రారంభించింది. 30 నెలల్లో పోర్టు నిర్మాణ పనులు పూర్తి చేయడానికి మారిటైం బోర్డుతో కాంట్రాక్టు సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. అయితే 24 నెలల్లోనే నిర్మాణ పనులు పూర్తి చేసి ఓడల రవాణా మొదలెట్టడానికి సంస్థ అవసరమైన ఏర్పాట్లు చేసిందని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం ఇప్పటికి రూ.734.13 కోట్ల విలువైన పనులు పూర్తవ్వాలి. ఉత్తర, దక్షిణ బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, కాంపౌండ్ వాల్, కస్టమ్స్, సెక్యూరిటీ బిల్డింగ్, ఫ్రీ ఫ్యాబ్రికేషన్ వర్టికల్ డ్రైవ్ తదితర పనులకు సంబంధించి రూ.400 కోట్ల పనులు మాత్రమే పూర్తయ్యాయి. చేయాల్సిన పనుల విలువకన్నా రూ.334.13 కోట్లు తక్కువగా పనులు జరిగాయి.

పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణానికి టెండర్లు

పోర్టు నిర్మాణ ప్రాంతానికి అతిసమీపంలోని తపిశపూడిలో 30 ఎకరాల్లో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఉంది. పోర్టుకు ఈ భూములు అవసరం ఉండటంతో దీన్ని స్వాధీనం చేసుకోవడానికి ఎంపిడిసిఎల్ కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు కరగ్రహారంలో 45 ఎకరాల భూమిని కేటాయించింది. ఆ భూమి చదును చేసింది. ట్రైనింగ్‌సెంటర్ నిర్మాణానికి డిజైన్‌లు, సమగ్ర నివేదిక (డిపిఆర్)లు సిద్ధం చేస్తోంది. అనంతరం దీని నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించడానికి సిద్ధమవుతోంది.



మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

మోడల్ టెస్ట్‌పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి - వీరులపాడు : యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్స్ అందజేశారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 380 మందికి యుటిఎఫ్ రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్స్ మంగళవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా కృష్ణ గుంటూరు జిల్లాల ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ మండలంలో పదో తరగతి విద్యార్థులందరూ యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు పొందాలని పదో తరగతిలో 550 మార్కులు పైగా సాధించి ఐఐటీలో సీటు సంపాదించే లక్ష్యంతో చదవాలని పిలుపునిచ్చారు. అనంతరం జడ్పిటిసి కీర్తి సౌజన్య, మాట్లాడుతూ యూటీఎఫ్ వారు ఉచితంగా టెస్ట్ పేపర్స్ అందించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి హరిప్రసాద్, యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుప్తా, ప్రభాకర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.వెంకటనారాయణ పాల్గొన్నారు.

స్వయం ఉపాధిపై అవగాహన

ప్రజాశక్తి - విస్సన్నపేట : జిల్లా పరిశ్రమల కేంద్రం స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సును మండలంలో మంగళవారం ఏర్పాటు చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ సూర్య మాట్లాడుతూ చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే ఆలోచన, అర్హత ఉన్న వారికి సబ్సిడీ లోన్లు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సురేష్ ఇండస్ట్రియల్ డిపార్ట్‌మెంట్ ఎడి సాంబయ్య ఇండస్ట్రీస్ ఆఫీసర్ రాజేష్, అవగాహన కొరకు వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి వత్సవాయి :.కొమరగిరి ట్రస్ట్, చిన్నఅవుటుపల్లి పిన్నమనేని సిద్దార్థ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వత్సవాయి మండలం కంభంపాడు గ్రామంలోని రోజ్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 80 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఐదుగురికి కంటి ఆపరేషన్ నిమిత్తం రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమరగిరి ట్రస్ట్ చైర్మన్, డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు కొమరగిరి భరద్వాజ్, స్కూల్ ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ పి.పద్మ, పి.బాలాజీ, పిన్నమనేని సిద్దార్థ్ డాక్టర్స్ అనీషా, నాజీయా, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో రైతుల ముసాయిదా జాబితా



ప్రజాశక్తి - విసన్నపేట : మండలంలో మిచౌంగ్ తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాల ముసాయిదా జాబితాను మంగళవారం రైతు భరోసా కేంద్రాల్లో, సచివాలయాల్లో ఉంచినట్లు మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. 22వ తేదీ వరకు ఈ వివరాలుంటాయని ఆమె పేర్కొన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని జాబితాను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు, చేర్పులు ఉంటే రాత పూర్వకంగా గ్రీవెన్స్‌లో ఆర్‌బికె సిబ్బందికి ఇవ్వాలని సూచించారు. 22 తర్వాత ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించేది లేదని స్పష్టం చేశారు. విస్సన్నపేటలోని రైతు భరోసా కేంద్రంలో రైతుల ముసాయిదా జాబితాను విస్సన్నపేట టౌన్ ఇన్‌ఛార్జ్ నెక్కలపు కుటుంబరావు, ఎంపిటిసి గెద్దల మల్లయ్య, సొసైటీ ప్రెసిడెంట్ రెడ్డి ముత్యాలరావు, వ్యవసాయ సహాయకులు భాస్కర్, శిరోమణి ఇతర రైతులతో విడుదల చేశారు.

ఆయుర్వేద వైద్యశాల సందర్శన

ప్రజాశక్తి వత్సవాయి : అనిగండ్లపాడులో ఇటీవల కాలంలో నూతనంగా నిర్మించిన సొసైటీ భవనం, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు సందర్శించారు. సిఎం జగన్ ప్రజల వద్దకు వైద్యం అందించాలని లక్ష్యంతో వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.

చర్చల ద్వారా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు గఫూర్, ఓబులేసు డిమాండ్

ర్యాలీగా శిబిరం వద్దకు చేరిన ఐక్యవేదిక నాయకులు - 8వ రోజు సమ్మెలో నినాదాలతో హోరెత్తిన ధర్నా చౌక్

ప్రజాశక్తి - విజయవాడ : న్యాయమైన అంగన్‌వాడీల డిమాండ్లను చర్చల ద్వారా పరిష్కరించాలని, లేనట్లయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కార్మిక సంఘాల ఐక్యవేదిక హెచ్చరించింది. అంగన్‌వాడీల సమ్మె మంగళవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. తొలుత సమ్మె శిబిరాన్ని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ గఫూర్ ప్రారంభించారు. దీనికి ముందు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా పలు కార్మిక సంఘాలు లెనిన్ సెంటర్‌లో ధర్నా చేసి, ర్యాలీగా అంగన్‌వాడీల సమ్మె శిభిరానికి చేరుకున్నారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, అంగన్‌వాడీలకు వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ మంజూరు చేయాలని, పని భారం తగ్గించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేసిన నినాదాలు హోరెత్తాయి. కార్యక్రమానుద్దేశించి గఫూర్ మాట్లాడుతూ...తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ యూనియన్ నేతలను చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించడానికి చొరవ చూపాలని, లేనట్లయితే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. సామరస్య పూర్వక వాతావరణంలో సమస్యలను పరిష్కరించకపోగా, అంగన్‌వాడీ వర్కర్స్‌ను రెచ్చగొట్టే రీతిలో వారిని భయాందోళనలకు గురి చేస్తూ, అధికారపార్టీ ప్రజాప్రతినిధులు బెదిరింపులకు దిగుతుండటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికయినా ఎటువంటి భేషజాలకు పోకుండా అంగన్‌వాడీలతో చర్చలకు పిలిచి, తెలంగాణ మాదిరిగా ఈ రాష్ట్రంలో కూడా వేతనాలు పెంచి, న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిపొందే గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని పేర్కొన్నారు. ఐఎఫ్‌టియు నాయకులు పోలారి, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యు ఉమామహేశ్వరరావు, విజయవాడ పశ్చిమ సిటీ జనసేన నాయకులు పోతిన మహేష్, పెన్షనర్స్ సంఘం నాయకులు ఎన్ఎ శాస్త్రి, మెడికల్ రిప్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఆర్‌వి కృష్ణయ్య, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సింహులు, ఆదిలక్ష్మి, విఆర్ఎ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాసరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమల, ఐద్వా పశ్చిమ సిటీ నాయకులు శేషుమణి, యూనియన్ జిల్లా అధ్యక్షులు టి గజలక్ష్మి, నాయకులు జయనీ రత్నకుమారి పాల్గొన్నారు. **నందిగామ :** అంగన్వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ గాంధీ సెంటర్‌లో అంగన్వాడీ కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. ఎనిమిది రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం హేయమైన చర్య అని సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి జెఎసి నాయకులు పోతుల బాల కోటయ్య, కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, నాయకులు సయ్యద్ ఖాసిం సంఘీభావం తెలిపారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు **తిరువూరు :** సిఐటియు అధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు నిరవ ధికంగా చేపట్టిన సమ్మెలో భాగంగా తిరువూరు తహశీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న ధర్నాలో మంగళవారం వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవటంతో సమ్మె చేస్తున్నా మని అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు. **విస్సన్నపేట:** అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ల సమస్యలపై పోరాడుతూ చేస్తున్న ఉద్యమం తారాస్థాయికి చేరుతుంది. తిరువూరులోని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట సమ్మె చేస్తుండగా వారి ఉద్యమానికి సంఘీభావం తెలిపి ఉద్యమంలో పాల్గొని సమ్మెలో ఉన్న అందరికీ పళ్ళు పంచి వారి నిరసనకు తెల్లదేవరపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రాయల నాగమణి సురేష్ దంపతులు మద్దఉ తెలిపారు. **అజిత్‌సింగ్‌నగర్ :** అంగన్వాడీ ప్రజా సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రీదేవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు. **మైలవరం :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెలో భాగంగా మంగళవారం 8వ రోజు మైలవరంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ విజయవాడ రూరల్ ఇన్చార్జి బోరాకిరణ్ఎ పలువురు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు పట్టిన గతే జగన్మోహన్ రెడ్డికి కూడా పడుతుందని కృష్ణా, గుంటూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు హెచ్చరించారు. తిరువూరు తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న ధర్నా శిబిరాన్ని లక్ష్మణరావు మంగళవారం సందర్శించి పిడిఎఫ్ ఎమ్మెల్సీ లందరూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష హోదాలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో అంగన్వాడీ వర్కర్స్‌కు అనేక హామీలు ఇచ్చారని, అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని హామీ యిచ్చారని దాన్ని అమలు చేయమని వారంతా ఈ రోజు సమ్మె చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సోమేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, ఏ.కొండూరు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, నాయకులు ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, కూరపాటి వెంకటరత్నం, అంగన్వాడీ యూనియన్ నాయకులు పద్మావతి, ఎన్.నాగమణి, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. జనసేన నియోజక వర్గ కన్వీనర్ మనుబోలు శ్రీనివాసరావు, నాయకులు లింగినేని సుధాకర్, ఉయ్యూరు జయప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుపులేటి రవీంద్ర, బత్తుల వెంకటేశ్వరరావు, పుల్లారావు తదితరు లు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ఎమ్మార్వో కార్యాలయం వద్ద నియోజకవర్గ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు దీక్షలకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి అప్పారావు అంగన్వాడీ మహిళలు చేస్తున్న దీక్షలో కూర్చుని వారికి సంఘీభావం తెలిపారు. **(ప్ర.వి)**



విజయవాడలో... మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు
కింద చిత్రంలో అంగన్వాడీల నిరసన





నందిగామలో...



విస్సన్నపేటలో...



సింగ్‌నగర్‌లో...



మైలవరంలో...



జగ్గయ్యపేటలో...

26 నుండి పారిశుధ్య కార్మికుల సమ్మె



ప్రజాశక్తి - నందిగామ : డిసెంబర్ 26 నుండి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సమ్మెబాట పడుతున్నట్లు సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ పేర్కొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మంగళవారం నందిగామ మున్సిపల్ మేనేజర్ వెంకటేశ్వరరావుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కట్టారపు గోపాల్ మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు సమ్మెబాట పడుతున్నారని తెలిపారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు చేయాలని ఇంకా పలు డిమాండ్లపై సమ్మె బాట పడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సైదా, శ్రీను, సతీష్, శ్రీను పలువురు కార్మిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి :

ఎంఎల్‌సికి వినతి



లక్ష్మణరావుకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - నందిగామ : వీరులుపాడు మండలం అల్లూరు గ్రామ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలనీ కోరుతూ కృష్ణా - గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణ్ రావుకి ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని, ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్లస్ టు బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు సొంత భవనాలు ఏర్పాటు చేసి పాఠ్యపుస్తకాలు ఇతర సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్లస్ టు బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


అవనిగడ్డలో మానవహారం


చల్లపల్లిలో భిక్షాటన


గన్నవరంలో వంటావార్పు

అంగన్‌వాడీల వినూత్న నిరసనలు

ప్రజాశక్తి-గన్నవరం: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న సమ్మె ఎనిమిదో రోజు మంగళవారమూ కొనసాగింది. గన్నవరంలో పెద్దఎత్తున పాల్గొని జీతాలు పెంచాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. 'నేను ఉన్నాను.. నేను విన్నాను' అంటూ హామీలు గుప్పించిన జగన్.. నేడు తమ డిమాండ్లను కనీసం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అంగన్‌వాడీలకు మద్దతుగా సిఐటియు మండల అధ్యక్షుడు బెజవాడ తాతబ్బాయి, నాయకులు మహేష్ మాట్లాడానేజ ఈ కార్యక్రమంలో సమ్మక్క, లలితకుమారి పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కృష్ణా):** అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆపేదిలేదని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మచిలీపట్నం ప్రాజెక్టు ఆధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.నాంచారమ్మ, పి.రెజీనారాణి స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించినందుకు నిరసనగా మచిలీపట్నంలో చెవిలో పూలు, క్యాలీఫ్లవర్‌లు పెట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం అణచివేతకు గురి చేసే నిర్ణయాలు తీసుకోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, అంజలి, విజయశ్రీ, సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత పాల్గొన్నారు. **బంటుమిల్లి:** బంటుమిల్లి ప్రాజెక్టు ఆఫీస్ దగ్గర వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్‌ఘోష్ తదితరులు పాల్గొన్నారు. **మొవ్వ:** అంగన్‌వాడీలకు సిపిఎం, సిపిఐ, సిఐటియు నేతలు మద్దతు తెలిపారు. ఆందోళనలో భాగంగా అంగన్వాడీ సిబ్బంది మొవ్వ సెంటర్లో భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు శీలం నారాయణరావు, బండి ఆదిశేషు, సీఐటీయూ నేత కరీముల్లా, సిపిఐ జిల్లా సమితి సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, పామర్రు నియోజకవర్గ సమితి కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు కోసూరు వెంకట అప్పారావు, చందోలు నాగేశ్వరరావు, కొండా నాగేశ్వరరావు, బోరుకాటి నరసింహారాజు పాల్గొన్నారు. **కంకిపాడు :** కంకిపాడులో గ్రామ దేవతకు


పామర్రులో...

వేపమండలతో మొక్కి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో షకీలా, నళిని కుమారి, రేవతి, లక్ష్మీప్రసన్న, విజయలక్ష్మి, కాలిమ్మ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పాడ త్రిమూర్తులు, తాడంకి నరేష్, బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుండి కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి రాజీవ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, గాదె సుశీల, ఎ.నాగమణి కె పాములమ్మ, కె.విజయరాణి పాల్గొన్నారు. **పామర్రు :** అంగన్‌వాడీలకు కృష్ణాజిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు డి స్వరూపకుమారి, నాగ సావిత్రి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.ఉమారాణి. రత్నశ్రీ, పద్మజ, జ్యోతి, చిన్నారి, సిఐటియు నాయకులు గంగాధర్, ఐ రాజు, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజల హక్కులను హరించే ఎపి భూ యాజమాన్య హక్కుల 22ను తక్షణమే రీకాల్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మచిలీపట్నం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మచిలీపట్నం సాయిబాబా గుడి, బస్టాండు, కోనేరు సెంటర్ మీదుగా స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని ఇంటికి, ఎంపి బాలసౌరి క్యాంపు కార్యాలయానికి, కలెక్టరేట్లో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తుంగల హరిబాబు, కార్యదర్శి కొట్టి రఘురాం, కే.భాగ్యరాజా, మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ, పుప్పాల ప్రసాదు, కునపరెడ్డి శ్రీనివాస్, పి. దేవేంద్ర కుమార్, మాదివాడ వెంకట నరసింహారావు, లంకే వెంకటేశ్వరరావు, బూరగడ్డ అశోక్ కుమార్, జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** ప్రజా వ్యతిరేక చట్టాన్ని నిరసిస్తూ న్యాయవాదులు చేస్తున్న దీక్షకు గుడివాడ టిడిపి ఇన్చార్జ్ వెనిగండ్ల రాము సంఘీభావం తెలిపారు. కోర్టు సముదాయం వద్ద న్యాయవాదుల ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో రాము మాట్లాడుతూ ప్రజల స్థిరాస్థి హక్కును హరించేలా సిఎం జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.





అంగన్‌వాడీలకు అండగా ఉంటాం : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం: సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు సిపిఎం అండగా నిలుస్తోందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల కె. వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం గన్నవరం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై పోరాటానికి దిగిన అంగన్వాడీలకు ప్రతిఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సీతారామరాజు, కృష్ణారావు పాల్గొన్నారు.



ఒకటో తేదీనే జీతాలివ్వాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్, ఏపిజిఎలు, పీఆర్-డిఫ్ అరియర్లు, సరెండర్ లీవులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ యూటీఎఫ్ కృష్ణాజిల్లా శాఖ అధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి కనకారావు, జె లెనిన్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కేఎ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చంటికి పలువురు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి

మండల టిడిపి ఉపాధ్యక్షులు గోవాడ సుబ్రహ్మణ్యేశ్వరారావు (చంటి) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. చంటి మరణ వార్త తెలుసుకున్న అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపిటీసీ పైడిపాముల స్వప్న, మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, మాజీ జెడ్పీటీసీ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి తదితరులు చంటి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



పెన్షనర్ల దీక్షాదినం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: ప్రభుత్వ రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల్లోని ఫ్యామిలీ పెన్షనర్లందరికీ 30 శాతం పెన్షన్ చెల్లింపు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల మాదిరిగా ఇన్సూరెన్స్ పెన్షనర్లకు పెన్షన్ అప్డేషన్ సదుపాయం కల్పించాలని, ఎన్‌పిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని ఇతర సమస్యలను పరిష్కరించాలని ఆలిండియా పెన్షనర్స్ డే సందర్భంగా ఎల్ఐసి, జిఐసి పెన్షనర్లు, ఉద్యోగులు, అధికారులు మచిలీపట్నంలోని ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు ముందు మంగళవారం భోజన విరామ సమయంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిఆర్ఈఏ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణమూర్తి, ఐసిఇయు మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులు జె.సుధాకర్, మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి



జి.కిశోర్ కుమార్ ,క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు టి.వెంకటేశ్వరరావు, కె.వి.దుర్గాప్రసాద్ ప్రసంగించారు. ఎన్ఎఫ్ఐఎఫ్‌డబ్ల్యుఐ మచిలీపట్నం డివిజన్ రెసిడెన్షియల్ కార్యదర్శి ఎస్ దిలీప్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం, హుస్సేన్, పి.వి.శ్రీనివాసరావు, యస్.ధనుంజయరావు, పి.నాగయ్య, టి.చంద్రపాల్, ఎల్.రాజశేఖర్, ఠాగూర్, స్వామినాథ్, సిహెచ్.బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆరోగ్య రక్షణకు చర్యలు : కలెక్టర్


ఎకో మిషన్ విభాగాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రాథమిక లక్ష్యంతో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) విభాగంలో గుండె తీరును పరిశీలించే ఎకో మిషన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ప్రైవేట్ ఆసుపత్రుల భాగస్వామ్యంతో వైద్య సేవలు ఉద్యోగులు పొందేవారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులలో ఎవరికైనా ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చినపుడు స్థానికంగానే ఉత్తమ వైద్య సేవలు ప్రస్తుతం లభించనున్నాయని కలెక్టర్ తెలిపారు. కృష్ణాజిల్లాలో 15 వేల మందికి పైగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ జి.గీతాబాయి, జడ్పీ సీఈవో జ్యోతి బసు, ఆర్డీవో ఎం.వాణి, తహసిల్దార్ శ్రీవిద్య, డిసిహెచ్ఎస్ పీ.శ్రావణ్ కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ పవన్, ఆర్ఎంఓ డాక్టర్ నిరంజన్, మచిలీపట్నం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆశాలత, వైయస్సార్ ఆరోగ్యశ్రీ కష్ణాజిల్లా కో - ఆర్డినేటర్ డాక్టర్ సతీష్ పాల్గొన్నారు.

ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల నాటికి అన్ని విభాగాలలో అధికారులు పూర్తి అవగాహన కలిగి సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్ నుంచి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో ఎన్నికలు, ఆడుదాం ఆంధ్ర, పంట నష్ట అంచనాలు, ధాన్యం సేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై త్వరలో సంబంధిత అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పోలింగ్ స్టేషన్లను సందర్శించి కనీస వసతులు ఉన్నది లేనిది పరిశీలించుకుని, అందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయా క్రీడలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పంట నష్ట అంచనాలు రూపొందించడం పూర్తయిందని, ఆ డేటాని సోషల్ ఆడిట్ నిమిత్తం రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. ఆ డేటాలోని అభ్యంతరాలను రైతుల నుంచి స్వీకరించి పూర్తి జాబితాను సిద్ధం చేసిన అనంతరం ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా పాల్గొన్నారు.

లక్ష్మణరావుకు అవార్డు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక వివి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావుకు అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ ఇన్ ఫార్మసీ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. మంగళవారం కెఎల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో డైరెక్టర్ సెంట్రల్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ డాక్టర్ ఎం వినయ్ కుమార్, అసోసియేషన్ అండ్ బయోటెక్నాలజీ ఇన్ ఫార్మసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఆర్ ఎస్ సాంబశివరావు, కెఎల్ విశ్వవిద్యాలయం ఛాన్సర్ డాక్టర్ కెఎస్ జగన్నాథరావు, ఏపీ ఫార్మసీ కౌన్సిలర్ రిజిస్టర్ డాక్టర్ విలియంకారి చేతుల మీదుగా లక్ష్మణరావు అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు జాతీయంగా పది మందికి ప్రకటించగా అందులో లక్ష్మణరావు ఉన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ, కో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ తదితరులు లక్ష్మణరావుకు అభినందనలు తెలిపారు.



మాజీ ఎంఎల్ఏ వెంకటస్వామి వర్ధంతి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: బందరు మాజీ ఎమ్మెల్యే బొర్ర వెంకటస్వామి 40వ వర్ధంతి సందర్భంగా మచిలీపట్నంలోని బస్ స్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) మంగళవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మడపాటి విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షులు సిలర్ దాదా పాల్గొన్నారు. జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో వెంకటస్వామి కుమారుడు సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శేకు బోయిన సుబ్రహ్మణ్యం నివాళులర్పించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
బుధవారం
20 డిసెంబర్ 2023

















రాష్ట్రవ్యాప్తంగా బాలోత్సవాల విస్తరణ

• ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఆరేళ్ల కిందట విజయవాడలో ఏర్పడిన అమరావతి బాలోత్సవం వేలాది మంది పిల్లలను వికాసవంతులను చేసేందుకు విశేష కృషి చేస్తుందని ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు అన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాలకు బాలోత్సవాలు విస్తరించాయన్నారు. 26 జిల్లాల్లో 40 చోట్ల జరుగుతున్నాయని, వీటిని 100 చోట్లకు విస్తరించి నిర్వహించాలని నిర్వాహకులు ఆలోచిస్తుండటం మంచి విషయమన్నారు. ఇందుకు ప్రజలు కూడా ముందుకు వచ్చి ప్రోత్సహించాలని కోరారు. విజయవాడ మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో బాలోత్సవం ఆరో పిల్లల పండుగ పద్మవిభూషణ్ ఎం.ఎస్.స్వామినాథన్ వేదిక మీద మంగళవారం ప్రారంభమైంది. తొలుత జాతీయ జెండాను లక్ష్మణరావు, బాలోత్సవం జెండాను అధ్యక్షులు రామరాజు ఆవిష్కరించారు. అనంతరం రామరాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం కూడా బాలోత్సవం నిర్వహణలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. నేటి విద్యా వ్యవస్థలో ఆట పాటలతో కూడిన చదువు కరువైందని, విద్యార్థులకు చదువుతో పాటు మానసిక వికాసం ఎంతో అవసరమని అన్నారు. మానసిక వికాసం ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థుల్లో దానిని పెంపొందించే విధంగా పాఠశాలల కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఎస్‌బిఐ డిజిఎం మనీష్ కుమార్ మాట్లాడుతూ జాతి భవిష్యత్తు పిల్లల చేతుల్లోనే ఉందని, అలాంటి పిల్లలను వికాసవంతులుగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసిన బాలోత్సవంలో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ జిల్లా డివైఈవో కెవిఎన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్తేజం కలగడానికి బాలోత్సవాలు దోహదపడుతున్నాయన్నారు. విద్యార్థుల్లో నిబిడీకతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇవి తోడ్పడటం సంతోషదాయకమని పేర్కొన్నారు. ప్రవాస భారతీయురాలు కంఠంనేని హేమ మాట్లాడుతూ పిల్లల ఆలోచనలను వికసింప చేసే విధంగా ఇక్కడ కార్యక్రమాలు చేపట్టడం బాగుందన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌బిఐ డిజిఎం మనీష్‌కుమార్

అమరావతి బాలోత్సవం కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పురోగమించిన ఈ కాలంలో పిల్లలు ఎక్కువగా సెల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారని, ఇలాంటి తరుణంలో విద్యార్థులు కోల్పోతున్న వికాసం అందించడానికి బాలోత్సవాలు ఎంతగానో తోడ్పడుతున్నాయని చెప్పారు. వారిలోని సజనాత్మకశక్తి వెల్లడవుతోందని, నైపుణ్యం పెంపొందుతోందని అన్నారు. గతంలో బాలోత్సవంలో వ్యాసం రాసిన ఓ విద్యార్థిని ఇప్పుడు అమెరికాలో ఉంటూ ఏకంగా పుస్తకమే రాసిందన్నారు. ఈ బాలోత్సవాల వెనుక ఎందరో పెద్దల, ప్రజల కృషి ఉందని, ఇకపైన కూడా వారి ప్రోత్సాహం తమకు అందచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆక్వా డెవిల్స్ అధ్యక్షుడు వెలగపూడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రావి శారద, అమరావతి బాలోత్సవం ఉపాధ్యక్షుడు డాక్టరు గుమ్మా సాంబశివరావు, శాతవాహన కళాశాల పూర్వ ప్రిన్సిపల్ వి.సాంబిరెడ్డి, జన సంస్థాన్ ఛైర్మన్ విద్యా ఖన్నా, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వెన్నా వల్లభరావు, బాలోత్సవం కార్యదర్శి జి.జ్యోత్స, ఆంధ్రా మోటార్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు వై. సుబ్బారావు, సాహితీవేత్త గోళ్ల నారాయణరావు, బాల సాహిత్యవేత్త డాక్టరు రావెళ్ల శ్రీనివాసరావు, బాలోత్సవ బాధ్యులు వి.మురళీ మోహన్, నరసింహారావు, యు.వి.రామరాజు, ఐజాక్ న్యూటన్ పాల్గొన్నారు. తొలుత బాలోత్సవం కార్యదర్శి కొండలరావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెండో తరగతి విద్యార్థి కె.వైష్ణవి కీబోర్డు ప్లే చేస్తూ గీతాలు ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలచింది.



డివైఇఒ కెవిఎన్ కుమార్



హేమ



మురళీకృష్ణ



రామరాజు



సుదర్శన రాజు



కొండలరావు

పిల్లల పండుగ... కనులకు వేడుక

- విద్యార్థులతో కళకళలాడిన 'సిద్ధార్థ' ప్రాంగణం
- అమరావతి బాలోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన బాలలు
- ఆట, పాట, నృత్యాలతో సందడి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

అమరావతి బాలోత్సవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న బాలోత్సవం ఆరో పిల్లల పండుగ అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలిరావడంతో మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ కళాశాల ఆవరణ విద్యార్థులతో కళకళలాడింది. 200 విద్యాసంస్థల నుండి సుమారు 11 వేల మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తొలిరోజు పోటీల్లో పాల్గొనేందుకు మూడు వేల మందికిపైగా విద్యార్థులు రావడంతో పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు ఆడుతూ...పాడుతూ... కథలు చెబుతూ... ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. 55 ఈవెంట్స్‌లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అన్నీ ఒక్కచోటనే జరగడంతో విద్యార్థుల్లో సందడి నెలకొంది.

ప్రత్యేక ఆకర్షణ జానపద నృత్యాలు

తొలిరోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ సంస్థల నుండి సుమారు 58 జట్లు పోటీ పడ్డాయి. ఒకరికొకరు నువ్వా నేనా అన్నట్లుగా జానపదాలను ఆలపిస్తూ నృత్యాలు చేస్తూ పల్లె వాతావరణాన్ని తీసుకువచ్చారు. విద్యార్థులు చక్కని అభినయంతో నృత్యాలు చేస్తూ పల్లెటూరి వాతావరణంలో జానపదాలు ఇలా ఉంటాయా అని నేటి తరం యువతకు, పట్టణ వాసులకు కళ్లకు కట్టినట్లు నృత్యాల ద్వారా తెలియజేశారు.

నేటి పోటీల వివరాలు

ఉదయం పది గంటలకు సైన్స్ ఎగ్జిబిషన్ జూనియర్స్, సీనియర్స్‌కు జరుగుతుంది. అలాగే చిత్రలేఖనం, వ్యాసరచన అంశాల్లో పోటీలు ఉంటాయి. తెలుగులో మాట్లాడటం, పద్యం భావం, కథ చెప్పడం, స్పెల్ బీ, మాప్ అంశాలలో పోటీలు ఉంటాయి. సాంస్కృతిక అంశాలకు సంబంధించి కోలాటం, విచిత్ర వేషధారణ, లఘు నాటిక, క్లాసికల్ డ్యాన్స్, దేశభక్తి, అభ్యుదయ గీతాలాపన అంశాలలో పోటీలు జరుగుతాయి.

బెస్ట్ ఫ్రం వేస్ట్....

పనికిరాని కాగితాలు... పనికిరాని వస్తువులతో చక్కటి బొమ్మలను తయారుచేసి ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. సాధారణంగా చిత్తు కాగితాలు... ఖాళీ వాటర్ బాటిళ్లు, కొబ్బరి చిప్పలు, కొబ్బరి పీచు, కూరగాయలు, పనికిరాని ఎలక్ట్రిక్ వస్తువులను అందంగా చూడ చక్కని విధంగా విద్యార్థులు తయారు చేశారు. ముఖ్యంగా చిత్తు కాగితాలతో తాజ్‌మహల్‌ను తయారుచేసి ప్రదర్శనలో ఏర్పాటు చేసిన విధానం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. అక్కడకు వచ్చిన వారంతా 'అయ్యో మనం ఇవన్నీ పాడేస్తున్నాం... ఇంత చక్కని వస్తువులు తయారు చేసుకోవచ్చా..' అంటూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

విద్యార్థుల్లో ఉట్టిపడిన సృజన

విద్యార్థినీ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే ప్రధాన ఉద్దేశంగా వివిధ పోటీలు అడకమిక్ విభాగంలో జరిగాయి. కథారచన పోటీకి సంబంధించి సీనియర్స్, జూనియర్స్‌కు విడివిడిగా నిర్వహించారు. సీనియర్స్‌కు సంబంధించి ప్రకృతి వైపరీత్యాలు అనే అంశంపైన, జూనియర్‌కు కలసి ఉంటే కలదు సుఖం అనే అంశంపైన నిర్వహించారు. కవితా రచనకు సంబంధించి పేదరికం అనే అంశంపైన, వార్తా రచనలకు సంబంధించి మీ పాఠశాలలో సదుపాయాల కొరత అనే అంశంపైన, కథా విశ్లేషణకు సంబంధించి నచ్చిన కథ అనే అంశంపై పోటీలు నిర్వహించారు. ఇవే కాకుండా అంతర్జాలంలో అన్వేషణ, దినపత్రికా పఠనం అనే అంశంపైన పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఉత్సాభరితంగా పాల్గొన్నారు.

55 అంశాల్లో పోటీలు

మూడు రోజుల పాటు జరగనున్న బాలోత్సవంలో 55 అంశాల్లో 11 వేల మంది విద్యార్థులు పాల్గొనున్నారు. అకడమిక్ పోటీలు కళాశాల తరగతి గదుల్లో నిర్వహిస్తుండగా, సాంస్కృతిక పోటీలు ఆడిటోరియంలోనూ, క్రీడా మైదాన ప్రాంగణాల్లోని మూడు వేదికల మీద ప్రదర్శిస్తున్నారు. పోటీలను తిలకించడానికి తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

















చెత్తతో తయారు చేసిన తాజ్‌మహల్



కీ బోర్డు ప్లే చేస్తున్న వైష్ణవి



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు



బాలోత్సవం జెండా ఆవిష్కరిస్తున్న రామరాజు















నేడు సెమీ క్రిస్మస్ వేడుకలు

హాజరుకానున్న సిఎం జగన్

ప్రజాశక్తి - విజయవాడ : క్రైస్తవ సోదర, సోదరీమణుల విశ్వాసాలు ఉట్టిపడేలా సెమిక్రిస్మస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. ఈనెల 20వ తేదీన ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న సెమి క్రిస్మస్ వేడుక ఏర్పాట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సెమి క్రిస్మస్ వేడకలలో పాల్గొని క్రైస్తవ సోదర, సోదరీమణులకు శుభాకాంక్షలను తెలియజేయనున్నారన్నారు. వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు. సుమారు 2,500 మంది చర్చి ఫాదర్లు, క్రైస్తవ మత పెద్దలతో పాటు 5 వేల మందికి పైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరు కానున్న దష్ట్యా తగిన సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విచారణకు ఒకరి బదులు మరొకరు

డిప్యూటీ మేయర్ భర్తపై జడ్జి ఆగ్రహం

విజయవాడ: న్యాయస్థానం ముందు ప్రతి ఒక్కరు సమానమే. కానీ విజయవాడ డిప్యూటీ మేయర్ భర్త శ్రీనివాస రెడ్డి అత్యుత్సాహం ప్రదర్శించారు. ప్రజా ప్రతినిధుల కోర్టులో విచారణకు శ్రీనివాస్ రెడ్డి బదులు డ్రైవర్ వెళ్ళటంతో న్యాయమూర్తి గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓకేసు విచారణలో శ్రీనివాస్ రెడ్డికి బదులు మరొకరిని హాజరుపరిచినట్లు తెలుసుకుని ప్రజాప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. ఓ ధర్నా కేసుల కోర్టుకు హాజరుకాకపోవటంతో జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు శ్రీనివాస్ రెడ్డి కోర్టులో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో శ్రీనివాస్ రెడ్డి వెంటనే కోర్టు ముందు హాజరయ్యారు. ఆయనను జడ్జి మందలించారు.

స్మృతివనం కన్వెన్షన్ హాల్ ట్రేస్ వర్క్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మతి వనంలో మంగళవారం కన్వెన్షన్ హాల్ ట్రస్ వర్క్‌ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై శ్రీలక్ష్మి, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కెపిసి డైరెక్టర్ పి.వాసుదేవరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ జనవరి 20 నాటికి స్మృతి వనం పనులు పూర్తవుతాయన్నారు.



కాల్‌మనీ కేటుగాళ్లు బిసిలు కాదు

(మొదటి పేజీ తరువాయి)

అసలైన బిసిలు, కాల్‌మనీ, సెక్స్ రాకెట్, గూండాగిరి చేసేవారు బిసిల కిందికిరారు. భూకబ్జాలు చేసేవారు, జనాలను హింసించిన వారు బిసిలు కాదు, పార్టీకోసం కష్టపడిన నిఖార్లయిన బిసిలు చాలామంది ఉన్నారు. అలాంటి వారికి టిక్కెట్లిస్తే సంతోషిస్తా. విజయవాడ డిప్యూటీ మేయర్‌గా పని చేసిన గోగుల వెంకటరమణ నగరాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు, పేదలకు ఎవరికిచ్చినా పర్వాలేదు, నిరుపేదలైనా కాళ్లకు దండం పెడతాం' అంటూ నాని వ్యాఖ్యానించారు. కేశినేని నాని వ్యాఖ్యలు ఇప్పుడు ఆ పార్టీలో మళ్లీ దుమారం రేపుతున్నాయి.



22, 23 తేదీల్లో కలెక్టర్లు, ఎస్‌సి సమీక్షకు ఏర్పాట్లు

ఏడుగురు బృందం రాక

ప్రజాశక్తి - విజయవాడ : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2024, ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై విజయవాడలో ఈనెల 22, 23 తేదీల్లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పీలతో జరగనున్న సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ, ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యకలాపాలపై రెండు రోజులపాటు జరగనున్న సదస్సుకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాతో కలిసి కలెక్టర్ డిల్లీరావు మంగళవారం నోవాటెల్ హొటల్‌ను సందర్శించి.. ఏర్పాట్లను పరిశీలించారు. సమావేశానికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు, డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్లు సహా మొత్తం ఏడుగురు ప్రతినిధుల బందం న్యూఢిల్లీ నుంచి రానున్న నేపథ్యంలో సదస్సు సజావుగా సాగేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఏర్పాట్ల పరిశీలనలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు, డీఎస్‌వో నాగేశ్వరరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు ఉన్నారు.

ఓటింగ్ ప్రక్రియపై డెమో

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాల మేరకు ఆయన చాంబర్లో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశ: నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా పార్టీల ప్రతినిధులకు ఎన్నికల సమయంలో వాడే ఈవీఎం, వివి పాట్ల గురించి విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ జీవి జి ఎస్‌వి ప్రసాద్ వివరించారు. అంతేకాకుండా ఆయా పార్టీల ప్రతినిధులతో డెమో కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతోపాటు జెడ్ సి-2 మల్యాద్రి, తహశీల్దార్లు వెన్నెల శ్రీను, ఎం మాధురి, ఎస్ఇ (ప్రాజెక్ట్స్) కే రామ్మోహన్రావు, డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



యుపిహెచ్‌సికి కలెక్టర్ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని, ఈ రంగంలో సంస్కరణలపై దాదాపు రూ.32 వేల కోట్లు ఖర్చు చేసిందని.. డా. వైఎస్ఆర్ యూపీహెచ్‌సీలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేశాయని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. విజయవాడ కష్ణలంక, స్వర్గపురి సమీపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ.99.40 లక్షల వ్యయంతో నిర్మించిన ఆయుష్మాన్ భారత్-డా.వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)ని కలెక్టర్ డిల్లీరావు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, అధికారులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. యూపీహెచ్‌సీలోని మెడికల్ ఆఫీర్ గదితో పాటు రిసెప్షన్, ఇన్‌పేషెంట్, ఫార్మసీ తదితర విభాగాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో విజయవాడ డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ప్రోగ్రామింగ్ అధికారి మహేష్, జిల్లా ప్రోగ్రామింగ్ మానిటరింగ్ ఆఫీసర్ డా. నవీన్, యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. ప్రియాంక పాల్గొన్నారు.

ప్రియుడితో కలిసి భర్త హత్యచేసిన భార్య

ప్రజాశక్తి - వీరులపాడు : వివాహేతర సంబంధం కారణంగా ఓ మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను హత్యచేసింది. వీరులపాడుకు చెందిన యాదల శ్రీనివాసరావు (ఏలియా) (58) పాస్టర్‌గా ఉన్నారు. రోజు మాదిరిగానే సోమవారం వేరే గ్రామానికి వెళ్లి రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో తన భార్య వాణి వేరే వ్యక్తితో ఉండటం చూసి కోపంతో ఆమెపై చేయి చేసుకున్నాడు. దీంతో భార్య వాణి, ఆమె ప్రియుడు ఇద్దరు కలిసి కేబుల్ వైర్‌ను మెడకు ఉరివేసి హత్య చేశారు. అనంతరం వాణి తన ప్రియుడిని అక్కడి నుంచి పంపివేసింది. మంగళవారం ఉదయం ఏడు గంటల సమయంలో మతుడి భార్య....తన భర్త చనిపోయాడని, రాత్రి వేర్వేరు గదుల్లో నిద్రించామని చుట్టపక్కల వారిని నమ్మబలికింది. స్థానికులకు మతుని భార్యవాణిపై అనుమానం కలగడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎసిపి కె.జనార్ధన్ నాయుడు అక్కడికి చేరుకుని శ్రీనివాసరావు మృతదేహాన్ని పరిశీలించారు. హత్యగా నిర్ధారించి వాణిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎసిపి జనార్ధన్ తెలిపారు.

గ్రీన్ ఇన్నియేటివ్ డిఆర్‌ఒపి మొదటి దశ విజయవంతం

స్వచ్ఛాంధ్ర సలహాదారు డాక్టర్ జయ ప్రకాశ్ సాయి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ గ్రీన్ ఇన్నియేటివ్‌లో భాగంగా ఇండియన్ పొల్యూషన్ కంట్రోల్ అసోసియేషన్ (ఐపీసీఏ), కియా ఇండియా చేపట్టిన 'ప్రాజెక్ట్ డెవలప్ రెప్సాన్సబుల్ అవుట్ లుక్ ఫర్ ప్లాస్టిక్ (డీఆర్‌ఓపీ)' మొదటి ఫేజ్ విజయవంతమైనట్లు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ అడ్వైజర్ డా. జే.జయ ప్రకాశ్ సాయి వెల్లడించారు. విజయవాడలోని లెమన్ ట్రీ ప్రీమియర్‌లో వేదికగా "ఎఫెక్టివ్ ప్లాస్టిక్ వేస్ట్ కలెక్షన్ అండ్ రీసైక్లింగ్" అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పి బ్రహ్మజీ రావు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్రాల విభాగం అధిపతి టి.స్మిత భాను, సీనియర్ కన్సల్టెంట్, కష్ణా, గోదావరి కెనాల్ స్వచ్ఛ మిషన్ తో పాటు మిస్టర్ సజల్ జైస్వాల్, డిప్యూటీ మేనేజర్, సస్టైనబిలిటీ, సీఎస్ఆర్, కియా ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు. డిఆర్‌పిఒ ప్రాజెక్ట్‌లో నమోదు చేసుకున్న అన్ని సొసైటీలు, పాఠశాలలు వ్యాపారాలకు వేదికపై ఉన్న ప్రముఖులు ప్రశంసా పత్రాలను, అ వా ం ్డ ల న ు అందించారు.



ఫిజియోథెరపీతో అంగవైకల్యాన్ని జయించొచ్చు

ప్రజాశక్తి - పెడన : విద్యార్థి దశలో అంగవైకల్యంతో బాధపడుతున్న బాలబాలికలు ఫిజియోథెరపీ వల్ల అంగవైకల్యాన్ని జయించవచ్చని మండల విద్యాశాఖ అధికారి-2 వైవి.హరినాథ్ అన్నారు. పట్టణంలోని బంగ్లా స్కూల్లో మంగళవారం కష్ణాజిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రంలోని క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే కానీ తెలియదు అన్న చందంగా అంగవైకల్యంతో ఉన్న విద్యార్థులు ఫిజియోథెరపీ ద్వారా నయం చేసుకొని వైకల్యాన్ని జయించవచ్చు అన్నారు. బంగ్లా స్కూల్లో ప్రతి మంగళవారం భవిత కేంద్రంలోని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ ఎండి హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.భాగ్యలక్ష్మి, విద్యాకమిటీ చైర్మన్ ఎండి బాబు, ఉపాధ్యాయులు కె.నవీన్, భవిత తదితరులు పాల్గొన్నారు

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి పెదపారుపూడి : మండలంలోని వెంట్ర ప్రగడ వానపాముల సచివాలయంలో ఇవిఎంలపై అవగాహన సదస్సు డిప్యూటీ తహశీల్దార్ వాణి రవికుమార్ మంగళవారం నిర్వహించారు. రాజకీయ నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి టిడిపి మండల అధ్యక్షుడు చల్నాని రమేష్ చౌదరి (చంటి) మాజీ సర్పంచ్ గొరిపర్తి రవికుమార్ కౌలు రైతు సంఘం నాయకుడు మని ముక్కు నాగేశ్వరరావు వీఆర్వోలు చాట్ల అజయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎల్లవేళలా మానవతా అండగా నిలుస్తుందని రాష్ట్ర కన్వీనర్, మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. ఉషా రామా ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ ఈసీఈ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి దాగూర్‌కు పుస్తకాల నిమిత్తం మానవతా సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. రూ.5 వేల చెక్కును ఏలూరు రోడ్‌లోని కార్యాలయం వద్ద మంగళవారం విద్యార్థి దాగూర్ తండ్రి ఎస్.నాగరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు కూరెళ్ళ సుభాచారి, సెక్రటరీ కల్లేపల్లి నారాయణరావు, జిల్లా ఖజానాధికారి వడ్డీ రాజేశ్వరరావు, పి.వి.ఎస్ చలం జన్నావుల పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై ఆంక్షలొద్దు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగానికి రుణమాఫీ చేసి కొత్త రుణాలను అందజేయాలని తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి కౌలు రైతులకు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించి కౌలు రైతులను ఆదుకోవాలని జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్‌ఛార్జ్ బండి రామకష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడు తూ మండల పరిధిలో వరి పంటలు పూర్తిగా నీట మునిగాయని అన్నారు. ఆరుగాలం కష్టపడిన రైతుకు కన్నీళ్లే మిగులుతున్నాయని పంట చేతికి వచ్చే సమయా నికి తుఫానులు సంభవిస్తూ రైతుల నడ్డి విరు స్తున్నా యని అన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, జనసేన పార్టీ నాయకులు డివి జన్ ఇన్చార్జిలు కొట్టేవెంకట్రావు, కొండమేస్త్రి పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అందరికీ ఆరోగ్యం జగనన్న ప్రభుత్వ ధ్యేయమని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం 40వ డివిజన్‌లో ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ జగనన్న హయాంలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల విలువ రూ.5 లక్షల నుండి 25 లక్షలకు పెంచినట్లు తెలిపారు. టీడీపీ హయంలో 700 ఆస్పత్రులకు మాత్రమే ఆరోగ్య శ్రీ వర్తించేదని, నేడు జగనన్న వచ్చాకా 2,513 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ వర్తిస్తున్నట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి నరేంద్ర,స్థానిక 40వ డివిజన్ కార్పొరేటర్ వై.ఆంజనేయరెడ్డి, 41వ డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇర్ఫాన్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యువత భవిత కోసమే యువగళం: ఆళ్ల



ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : రాష్ట్రంలో వైసీపీ విధ్వంసకర పాలనను తరిమికొట్టేందుకు యువతను చైతన్యపరుస్తూ వారి భవిష్యత్తు కోసం టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సాగించిన జైత్రయాత్రకు వచ్చిన ప్రజాదరణే వైసీపీని సాగనంపేందుకు తొలిమెట్టని రాష్ట్రసాగునీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకష్ణ అన్నారు. హనుమాన్ జంక్షన్లోని అభయాంజనేయస్వామి వారికి నారా లోకేష్ పేరుతో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ప్రసాదాన్ని, శేషవస్త్రాన్ని మంగళవారం విశాఖపట్నంలో అందజేశారు. టీడీపీ హయాంలోని 5సంవత్సరాల్లో లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తే, ఎన్నికల ముందు ప్రతి ఏటా మెగా డీఎస్సీ అని బూటకపు హామీలిచ్చిన వైసీపీ - గద్దెనెక్కిన తర్వాత యువత గొంతుకోశారన్నారు. నారా లోకేష్‌ను కలిసిన వారిలో కోనా రిజర్వాయర్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ గండి ముసలినాయుడు, పెద్దేరు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. మురళీకష్ణ, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ వై.పుల్లయ్యచౌదరి, నీటి వినియోగదారుల సంఘ మాజీ అధ్యక్షులు సూర్యనారాయణ, కన్నంనాయుడు, సాగునీటి సమాఖ్య కార్యవర్గ సభ్యులు శ్రీధర్, కాళికేశ్వరరావు, తెలుగుయువత నాయకులు మేడికొండ శ్రీధర్, వెనిగళ్ల జ్ఞానశేఖర్ తదితరులు ఉన్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - ఘంటసాల : స్మశాన వాటిక లేకపోవటంతో గత కొన్ని సంవత్సరాల నుండి నానా అవస్థలు పడుతున్నామని ఘంటసాల మండల పరిధిలోని చిట్టూర్పు శివారు ఈపూరివానిగూడెం వాసులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ బి.రామా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కోడు డ్రైనేజీ కట్ట మీద 70 సంవత్సరాల నుంచి మతదేహాలను పూడ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గతంలో అనేక పర్యాయాలు కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయాల్లో అర్జీలు అందజేశామని తెలిపారు. అయినా సమస్యకు పరిష్కారం లభించలేదని, వర్షం వచ్చినప్పుడు నీళ్లలోనే



వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

మృత దేహాలను పూడ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మా సమస్యను పరిష్కరించేందుకు స్మశాన వాటి కను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈపూరివానిగూడెం వాసులు కుంపటి రమేష్ బాబు, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : విద్యార్థులు భయం వీడి ఎంచుకున్న రంగంలో ఉన్నత లక్ష్యాలతో విజయాలను సాధించాలని బందరు డివైఇఓ సుబ్బారావు అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎస్.వి.పబ్లిక్ స్కూల్‌లో కెరీర్ గైడెన్స్‌పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డివైఇఒ మాట్లాడుతూ విద్యార్థులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని లక్ష్య సాధనకు క్రమ శిక్షణతో అంకిత భావంతో కషి చేయాలన్నారు. ప్రధాన వక్త కాగిత శంకర సాంబశివరావు విద్యార్థులకు పదో తరగతి పరీక్షల్లో విజయం సాధించేలా స్టడీ టిప్స్, మెమరీ టిప్స్ తెలిపారు. యోగ, ధ్యానం ద్వారా ఏకాగ్రత సాధించే మార్గం, పరీక్షల ప్రిపరేషన్ సమయంలో టైమ్ మేనేజ్‌మెంట్, ఆహార అలవాట్లు గురించి వివరించారు. 6 నుండి 10 తరగతులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందచేశారు. మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పి సాయి కష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ముదిగొండ శాస్త్రి, ఉల్లి రంగారావు, కె.రాజేంద్ర ప్రసాద్, అశోక్ కుమార్, రామ్ మోహనరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సత్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం చేసిన రైతుకు పరామర్శ

ప్రజాశక్తి - అవనిగడ్డ: పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన కౌలు రైతు తక్కిళ్ళ వెంక పూర్ణయ్యను ఎంఎల్ఎ సింహాద్రి రమేష్ బాబు పరామర్శించారు. మండల పరిధిలోని అశ్వారావు పాలెం గ్రామానికి చెందిన పూర్ణయ్య అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో ఎంఎల్ఎ ఎమ్మెల్యే రమేష్ బాబు పరామర్శించి ధైర్యం చెప్పారు. వ్యవసాయ అధికారులతో మాట్లాడి పూర్తి నష్టపరిహారం అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు పూర్ణయ్యను పరామర్శించారు. అప్పు చేసి పండించిన పంట తుపాను



పూర్ణయ్యను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ సింహాద్రి

పాలవడంతో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారన్నారు. వెంటనే పూర్ణయ్య, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పూర్ణయ్యను పరామర్శించిన వారిలో జనసేన అవనిగడ్డ పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు తదితరులున్నారు.

'నా భూమి నాకు ఇప్పించండి'...

ప్రజాశక్తి - తిరువూరు : రెవెన్యూ అధికారులు లాలూచీపడి తన భూమిని అక్రమ మార్కుడికి రిజిస్ట్రేషన్ చేయించారని మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన వృద్ధుడు సిరసాని బసవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తిరువూరులో విలేకర్లను కలిసి తన గోడును వెళ్ళబుచ్చాడు. వావిలాల రెవెన్యూలో ఆర్ఎస్ నెంబర్ 271/3లో తొమ్మిదిన్నర సెంట్లు, 271/4 లో 16 సెంట్ల పూర్వార్జిత భూమితో పాటు ఇతరులు కొనుగోలు చేసిన భూములను సర్వే చేయించుకున్న తాను రెవెన్యూ అధికారుల నుండి పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డిడి కలిగి ఉన్నానని చెప్పారు. ఆన్‌లైన్ రెవెన్యూ రికార్డుల్లో కూడా తన పేరుతోనే నమోదు అయ్యి ఉందని చెప్పారు. అయితే 2020లో అప్పటి తహశీల్దార్ తన పేరుతో ఉన్న 271/4 లో 16 సెంట్ల భూమికి ప్రభుత్వ ఉపాధ్యాయుడైన సిరసాని రామారావుకు సర్వే సర్టిఫికెట్ మంజూరు చేశారని, దాని ప్రకారంగా తాను వేసినట్లుగా దొంగ వేలిముద్రలు వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా తన భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పరిష్కారం చేయట్లేదని ఉన్నతాధికారులు కలగజేసుకొని అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేయించి తన భూమిని కేటాయించాలని బసవయ్య కోరుతున్నారు.

క్యూ లైన్ పనులకు శ్రీకారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్ర కీలాద్రిపై నూతన సంవత్సరం జనవరి 3 నుండి 7వ తేదీ వరకు జరుగు భవానీ దీక్షా విరమణల సందర్భంగా ప్రతి సంవత్సరం వలె కొండ పైన ఓం-టర్నింగ్ వద్ద నుండి ప్రారంభమగు క్యూ లైన్ పనులను మంగళవారం పూజా దికాలు నిర్వహించి క్యూ లైన్ పనులను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామరావు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు, వైదిక సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న శివాలయంను పరిశీలించారు.

ఎంపిపి సురేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి పెదపారుపూడి : మండలం ఎంపిపి గోగం సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఛాంబర్‌లో ఎంపిడిఒ టి.సీతామహాలక్ష్మి సూపరింటెండెంట్ ఎం.వి.రమణారావు కొలుసు యేసు మండల ప్రజా పరిషత్ సిబ్బంది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

కంకిపాడులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

కంకిపాడు : బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం మండలంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ, టిడిపి నాయకులు కొండా నాగేశ్వరరావు, అన్నవరపు శివపార్వతి, యూనిట్ ఇన్‌ఛార్జ్ పులి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి ఘంటసాల : ఘోటకం కాలనీలో బేతేలు చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ కాపరి చిన్నం దానియేలు కేక్ కట్ చేశారు. పాస్టర్ వినయ్ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం క్యాండిల్ లైట్ సర్వీసింగ్ నిర్వహించారు. శ్రీ రామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు 20 మంది దైవ సేవకులకు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ వేడుకల్లో పాస్టర్లు సతీష్ పాల్, విజయభాస్కర్, సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** మండలంలోని డోకిపర్రు గ్రామం పోలవరపు బెనర్జీ ఆధ్వర్యంలో బేతేలు ప్రార్థన మందిరంలో జరిగిన సెమి క్రిస్మస్ వేడుకలో గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, సహనాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకొని క్రీస్తు సూచించిన బాటలో నడవాలని వెనిగండ్ల రాము అన్నారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శివప్రసాద్, మండల నాయకులు చంద్రాల చిట్టిబాబు, పెంజేంద్ర గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శివప్రసాద్ పాల్గొన్నారు.

విద్య, ఉపాధి రంగాల్లో సంస్కరణలు

కంకిపాడు: విద్య, ఉపాధి రంగాలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు తీసుకొస్తుందని డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలో గల ప్రభుత్వ బాలుర వసతి గృహానికి ఆరు ఫ్యాన్లు, ట్యూబ్లైట్ సెట్లను మంగళవారం వితరణగా అందించారు. వసతి గృహంలో వసతి పొందుతున్న కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. విద్యా ప్రమాణాల మెరుగునకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. స్నిగ్ధ మాట్లాడుతూ గత టీడీపీ సర్కారు విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వం కార్పోరేట్కు ధీటుగా విద్యాసంస్థలను తీర్చిదిద్దుతుందన్నారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సందర్శన

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయాన్ని ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ టి.జమలపూర్ణమ్మ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠకులు విద్యార్థులు అవసరాలకు అనుగుణంగా సదుపాయాలు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ పని విధానాన్ని పరిశీలించడంతో పాటు పుస్తకాల సంఖ్యను గ్రంథాలయానికి కావలసిన అవసరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జె.ప్రభుదాస్ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి- అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని పలు గ్రామాలలో నెస్లే జెసిఐ ఇండియా ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మంగళవారం నాలి కమ్మనమోలు, టీ కొత్తపాలెం ప్రేమాల వారి పాలెం పంచాయతీల పరిధిలోని 200 పేద కుటుంబాల వారికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నూరి పర్వీన్ మైత్రి ఫౌండేషన్ నిర్వాహకులు నాగాయలంక జడ్పిటిసి మోకా బుచ్చిబాబు, కమ్మనమోలు సర్పంచ్ కనకా కష్ణయ్య, నాలి సర్పంచ్ నాగిడి బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయునికి చెరుకు రసాభిషేకం

ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ : స్థానిక హనుమాన్ జంక్షన్‌లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం జన్మ నక్షత్ర పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ వెనుక భాగంలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి ఆలయ అర్చకులు చెరుకు రసాభిషేకం నిర్వహించారు. శ్రీ విష్ణువర్ధన్ రావు, వరాహ లక్ష్మీ దంపతులు సహకరించారు. అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ముసునూరుకు చెందిన దాత మణి కాలగుణ వర్షిత రోహన్, నీఖిలేష్ అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. ఆలయ ఇఒ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

24న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కెబిఎన్ కళాశాల ఒమ్నీ స్టూడెంట్స్ అసోసియేషన్ (పూర్వ విద్యార్థుల సంఘం) ఆధ్వర్యంలో ఈ నెల 24న కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు డిపి రామకష్ణ చెప్పారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం పోస్టర్‌ను ఆ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రధానకార్యదర్శి, పూర్వ విద్యార్థి గోపిశెట్టి మల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం డిపి రామకృష్ణ మాట్లాడుతూ కెబిఎన్ కళాశాల స్థాపించి 58 సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతుందన్నారు. 24వ తేదీన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని గ్రూప్‌లకు సంబంధించి ఆయా సంవత్సరాల్లో బయటకు వచ్చిన పూర్వ విద్యార్థులందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి జల్లూరి శ్రీనివాసరావు, కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాసు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.నారాయణరావు పాల్గొన్నారు.

క్రిస్మస్ హైటిని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - భవానీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా ఈనెల 20న విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న క్రిస్మస్ హైటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ ఫౌండర్, జనరల్ సెక్రెటరీ రెవ.పి.జీవన్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీవన్‌కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమయ్యే వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రభాకర్‌రావు, కోశాధికారి సాల్మన్, శ్యాంసన్ రాబర్ట్, ఎన్టీఆర్ జిల్లా ఎపిపిఎఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దేవస్థానంలో 2024 జనవరి 3 నుండి 7వ తేదీ వరకు నిర్వహించే భవానీ దీక్ష విరమణలు -2023 ఏర్పాట్లును ఇఒ కెఎస్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వచ్చే యాత్రికుల సౌకర్యార్థం దేవస్థానం వారు చేస్తున్న ఏర్పాట్లపై దేవస్థానంలోని అన్ని ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో చర్చించారు. అనంతరం నగర పశ్చిమ ఏసిపి డా.కె.హనుమంతరావు, సిబ్బందితో ఏర్పాట్లను గురించి చర్చించారు. అనంతరం వీరు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివిధ విభాగాల వారు చేయవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం కొండపైన, కొండ కింద క్యూ లైన్ ఏర్పాట్లు, కొబ్బరి కాయ కొట్టు ప్రదేశం, ఇరుముడి పాయింట్లు, హోమ గుండములు ఏర్పాటు, ప్రసాదం కౌంటర్‌లు, అన్నదానం ఏర్పాట్లు, టాయిలెట్లు, తదితర ప్రదేశాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఏఈవోలు పి. చంద్రశేఖర్, పి. సుధారాణి, బి. వెంకట్ రెడ్డి, వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి, పోలీస్ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

22న బిసిల రాజ్యాధికార పోరాట రథయాత్ర

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బీసీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బీసీల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర పోరాట రథయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి, సంఘం రాష్ట్రమహిళ అధ్యక్షురాలు వై.నూకాలమ్మ చెప్పారు. బీసీలకు రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ చిట్టినగర్‌లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కళ్యాణ మండపంలో శీరం నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వై.నూకానమ్మ మాట్లాడుతూ జాతీయ పార్టీలు 275 పార్లమెంటు స్థానాలకు బీసీ సీట్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ జనగణనలో కుల గణన చేపట్టి చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం విజయవాడ సిటీ అధ్యక్షులు, రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణరావు, సంఘం విజయవాడ ఉపాధ్యక్షులు తమ్మిన దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

22న నిర్మలా హైస్కూల్ వజ్రోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రముఖ విద్యా సంస్థ నిర్మలా హైస్కూల్ ప్రారంభించి 60 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ నెల 22న శుక్రవారం పాఠశాల డైమండ్ జూబ్లీ వేడుకలు, 23న నిర్మలా పూర్వ విద్యార్థుల సంఘం (నోసా) స్వర్ణోత్సవ వేడుకలును అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్మలా హైస్కూల్ ప్రిన్సిపాల్, నోసా డైరక్టర్ జిబి ఆంటోనీ తెలిపారు. మంగళవారం ఉదయం పటమట నిర్మల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిబి ఆంటోనీ మాట్లాడుతూ, 1963లో మిషనరీస్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలను ప్రారంభించామని పేర్కొన్నారు. దేశ, విదేశాలలో ఎంతోమంది విద్యార్థులు నేడు వివిధ రంగాలలో అత్యున్నత స్థాయి పదవులలో ఉండడం తమ పాఠశాలకు గర్వకారణమన్నారు. నిర్మలా హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు టి.వి.శివ రామారావు, కార్యదర్శి పెద్ది యశస్వినీలు మాట్లాడుతూ, నిర్మలా స్కూల్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పాఠశాల అభివద్ధికి తమ సంఘం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకునేందుకు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉపకారవేతనాలు, ఉచితంగా పుస్తకాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా విజయవాడ బిషప్ రెవరెండ్ డాక్టర్ జోసఫ్ రాజారావ్, రాష్ట్ర ప్రభుత్వ ఐ.టి.ఇ. అండ్ సి విభాగం సెక్రటరి కోన శశిధర్, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి.రేణుక, నిర్మలా హైస్కూల్ పూర్వ విద్యార్థిని, సినీ నటి లయ తదితరులు పాల్గొంటారని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ సిస్టర్ రోబెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రోత్సవ వేడుకలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

హెచ్‌పిసిఎల్ డ్రైవర్ల జీతాలు పెంచాలి

సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : హెచ్‌పిసిఎల్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు సర్వసభ్య సమావేశం కట్టుబడిపాలెంలో యూనియన్ అధ్యక్షులు ఎస్ సుందరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం డ్రైవర్స్‌కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోటార్ వెహికల్ యాక్ట్ వల్ల డ్రైవర్స్‌ను ముద్దాయిగా నిలబెట్టే విధానాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డ్రైవర్‌కు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని రోజువారి డేటా లేటు లోడింగ్ కాకుండా నాలుగు గంటల లోపు లోడింగ్ అయిపోయేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, డ్రైవర్స్‌కి పిఎఫ్, ఇఎస్‌ఐ లాంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.

రోడ్డు సమస్య పరిష్కరించాలి : సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ : కొండపల్లి పారిశ్రామిక వాడ నుండి విజయవాడ సిటీలోకి లోడ్ అయిన ఆయిల్ గ్యాస్ ట్యాంకర్లు రావాలంటే రోడ్డు సక్రమంగా లేకపోవడంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యాలు జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



హెచ్‌పిసిఎల్ ఆయిల్ ట్రక్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక : గౌరవ అధ్యక్షులుగా ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్ సుందర్ రావు, వైస్ ప్రెసిడెంట్‌గా రంగబాబు, ఎస్ సుబ్బారావు, కె.బాలకష్ణ, జనరల్ సెక్రెటరీగా ఎం.మహేష్, సెక్రెటరీగా పి.శేషగిరిరావు, కోశాధికారిగా గోవర్ధన్ రావు, జాయింట్ సెక్రెటరీగా సురేష్ , కష్ణంరాజు మరో 15 మంది కమిటీ ఏర్పాటైంది. డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యపై రాబోయే రోజుల్లో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ ఆయిల్ ట్రక్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు నాయకులు టి.రమేష్, గోపాలకష్ణ, కె.శ్రీనివాసరావు, సాంబశివరావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

'జనజ్వాల' ఎడిటర్ భాను ఆకస్మిక మృతి

పలువురు సంతాపం

ప్రజాశక్తి – విజయవాడ : జనజ్వాల వీక్లీ న్యూస్ పేపర్ ఎడిటర్, చిన్న పత్రికల సంఘం (సామ్నా) విజయవాడ నగర ఉపాధ్యక్షుడు డి.భాను ప్రసాద్ మంగళవారం గుండెపోటుతో మరణించారు. వన్‌టౌన్ బ్రాహ్మణ వీధిలో నివాసం ఉంటున్న ఆయన ఐదు రోజులుగా నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసరావు కుమారుడైన ఆయన వయసు 39 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. విశాలాంధ్రలో ఏడేళ్లకు పైగా పనిచేసి కమ్యూనిజం పత్రిక నిర్వహణతోపాటు అకౌంటెంట్ బాధ్యతలు నిర్వహించారు. తదనంతరం 2012 నుంచి జనజ్వాల న్యూస్ వీక్లీ ని దాదాపు పదేళ్లపాటు నడిపారు. భాను ప్రసాద్


భానుప్రసాద్ (ఫైల్)

అకాల మతికి సామ్నా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లి ధర్మారావు, సిహెచ్.రమణారెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి సుబ్బారావు, ఎస్.గంగరాజు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకట రమణ, ఎపిడబ్ల్యుజెఎఫ్ విజయవాడ పశ్చిమ కార్యదర్శి వెంట్రప్రగడ ఉదయ ఫణికుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. భానుప్రసాద్ ఆకస్మిక మృతి తీవ్ర విచారకరమని గొలగాని ట్రస్ట్ నిర్వాహకులు, ఎన్ఆర్ఐ గొలగాని రవికృష్ణ పేర్కొన్నారు. పలువురు జర్నలిస్టులు వన్‌టౌన్ బ్రాహ్మణవీధిలోని భానుప్రకాష్ ఇంటికివెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళు లర్పించారు. ఆయన అంత్యక్రియలు బుధవారం స్వర్గపురిలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

పలురూపాల్లో ఆందోళనలకు సిద్ధం

ప్రజాశక్తి - విజయవాడ : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని, లేనట్లయితే వివిధ రూపాల్లో ఆందోళనలు చేయాల్సి వస్తోందని విఆర్ఎల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజి, ఎన్‌టిఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి, విఆర్ఎ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్‌లు హెచ్చరించారు. రాణిగారితోట సిఐటియు జిల్లా కార్యాలయంలో గ్రామ రెవెన్యూ సహాయకుల (విఆర్ఎ) సంఘం ఎన్‌టిఆర్ జిల్లా ముఖ్యనాయకుల సమావేశం మంగళవారం జరిగింది. దీనికి సంఘం నాయకులు కుక్కల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. సమావేశానుద్దేశించి అంజి, శ్రీనివాస్ మాట్లాడుతూ విఆర్ఎల సమస్యల పరిష్కారానికి వివిధ దశల్లో ఆందోళనలు చేపట్టాలని కోరారు. ఈ నెల 21న



తహశీల్దార్లకు వినతి పత్రాలు అందజే యాలని, 28వ తేదీన కలెక్టర్ ఆఫీసు ముందు నిరాహార దీక్ష చేపట్టాలని అన్నారు. వచ్చే నెల 5వ తేదీన చలో విజయవాడ సిసిఎల్ ఏ ఆఫీస్ వద్ద ధర్నా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు కష్ణ,గోపీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి నర్సింహారావు పాల్గొన్నారు.

అంతర్గత రహదారులకు శంకుస్థాపన

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : రాజీవ్ నగర్ హుడా కాలనీ సమస్యలపై 12న ప్రచురించిన వార్తకు స్పందనగా సెంట్రల్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు హుడాకాలనీకి రూ.50 లక్షలు అంతర్గత రహదారులకు ఎపిసి ఆర్‌డిఎ నిధులు కేటాయించారు. ఈ మేరకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఎంఎల్ఎ విష్ణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారానికి ఎంతో ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగానే ఈ కాలనీకి అంతర్గత రహదారులు ఏర్పాటు చేసేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైఎస్‌ఆర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్ సిఇ అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రదానం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాల్రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ అధ్యాపకులైన సి.రాజమల్లుకు పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మంగళవారం తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో సర్వీస్ లైఫ్ ప్రిడిక్షన్ ఆఫ్ సెల్ఫ్ కాంపాక్ట్ రెయిన్ ఫోర్సెస్ కన్క్రియేట్‌స్టు కృరస్ విత్ రెస్పెక్ట్ టు చలో రైడ్ లన్ పెన్ ట్రేషన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు జేఎన్టీయూఏ అనంతపురం సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో అవార్డు లభించిందన్నారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ ఈ అరుణ కాంతి, డాక్టర్ టి.చంద్రశేఖర్ రెడ్డి, ప్రొఫెసర్ జిపిఆర్ ఇసి కర్నూలు వారి పర్యవేక్షణలో జరిగిందన్నారు. కోస్తా రీజియన్‌లో సముద్ర పర్యావరణానికి దగ్గరగా ఉన్న ఆర్‌సిసి స్ట్రక్చర్స్ సర్వీస్ లైఫ్‌ను ఎలా పెంచవచ్చు అనే దానిపై ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు రాజమల్లును అభినందించారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి



ఇబ్రహీంపట్నం : ఇంటిగోడలు తొలగిస్తుండగా విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఇబ్రహీం పట్నం భీమరాజు గుట్ట వాస్తవ్యుడు కె.అయ్యప్ప (45) ఇంటి గోడలు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గవ ఎధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. **(ప్ర.వి)**

ఇవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి వత్సవాయి, గంపలగూడెం : భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జగ్గయ్యపేట నియోజక వర్గ పరిధిలో గల పెనుగంచిప్రోలు తిరుపతమ్మ గుడి దగ్గర, సచివాలయం 1లో ఇవిఎంలపై అవగాహన కార్యక్రమం తహశీల్దార్ లక్ష్మి కళ్యాణి నిర్వహించారు. పెనుగంచిప్రోలు గ్రామ పోలింగ్ స్టేషన్ల 174, 175, 176, 177, 178, 179 పరిధిలోని ఓటర్లకు వివిపిఎటిలపై అవగాహన కల్పించారు. పెనుగంచిప్రోలు ఓటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జనార్ధనరావు, విఆర్ఒ లు, బిఎల్ఒలు, ప్రజలు హాజరయ్యారు. గంపలగూడెం మండలంలో నెమలి, ఉమ్మడి దేవరపల్లి గ్రామాల్లో తహసిల్దార్ జి.బాలకృష్ణ రెడ్డి అవగాహన కల్పించారు.